నటుడు

సామవేదం జానకిరామశర్మగారు

ప్రేమతరంగములు ఆలింగనము చేయుచుండెను. ఆతడు తనచిరునగవు జగదానందకరమని తలచుచుండెను. ఆచిరునగవునందు సామ్రాజ్యవిజయాభిమానముండెను. ఆతని కీజీవితమందు మిక్కిలి యాదరముండెను. ఇదియే తగు సమయమని చూచెను. సుందరి పుష్పహారమును గ్రుచ్చుటయందు మగ్నయయి యుండెను. గర్వయుక్తముగ నాతడు బిగ్గరగ నవ్వి యిట్లనెను.

"జీవనమం దిది యమూల్యసమయముగాదా?" సుందరి తేరిపార జూచుచుండెను.

"ఊరకుండెదవేల?"

"ఇంత సుఖమును మన మిరువురమే పంచుకొని యీప్రపంచమున సుఖముగ నుండ గలమా యని యాలోచించుచుంటిని"

"దీనియం దింత సందేహము నీకేల కలుగవలెను?"

"ప్రపంచమును జూచి"

"ప్రపంచముతో సంబంధమేమి?"

"ఏల లేదు?"

ఆతడు– "నేను నీవే నాసర్వస్వమని తలచుచున్నాను"

"నాహృదయముయొక్క అంతరతమప్రదేశమందలి యంధకారమునద్ద ప్రకాశించుజ్యోతియని నమ్ము చెంచుచున్నాను."

"భార్యా! నాజీవనసుఖము నీ ప్రేమోద్దీపకములగు నేత్రములయం దిమిడియున్నది. ప్రపంచము మిక్కిలి మనోహర మయినది"

2

రాత్రింబవళ్లు కేవల మొక యావులింతతో సమాప్తమగుచుండెను. ప్రకృతియందలి సుందరదృశ్యములతోగూడ కోరికలు నిశ్శబ్దముగ కర్ణములయందు ప్రవేశించి, శూన్యప్రదేశమాదలి స్వప్నములవలె తమ అనుభవాకృతిని చూపించుచుండెను.

జీవనమను అభినయశాల కది ప్రథమదృశ్యమై యుండెను.

నిర్భీతితో నాతడు ప్రపంచమెదుట తన నేత్రములను తెరచెను.

జను లుచ్చైస్స్వరమున "ప్రపంచము పాపభూయిష్టము. దుఃఖోపేత"మని యరచిరి.

"ఏ చింతయు లేదు; ఆనందమే ప్రపంచ"మని నిర్భీతితో నతడనెను.

రణక్షేత్రమందలి ఫిరంగులవలె ప్రపంచమంతయు, దుష్ట భూయిష్టమని యాతడెఱుగడు.

3

భార్యా! ఆదినము జ్ఞప్తియందున్నదా?

"ఏదీ?"

"ఏదినమున మన ప్రథమపరిచయ మాయెనో అది"

"ఆ పవిత్రదినమును నేను మరువగలనా"?

"ఆసమయమున కోరబడకయే సుఖములు తండోపతండములుగ వచ్చుచుండెడివి. నీనామశ్రవణ మాత్రమున పులకితుడ నగుచుండెడి వాడను. పవిత్రవంతమగు గంగానదికి యావలి యొడ్డున యిసుక తిన్నెలపై, నీనామము స్వర్ణాక్షరములతో లిఖించి యానందమొందుచుండెడివాడను."

"ప్రియా! అరమూతలకన్నులతో చంద్రునియందు మీచిత్రమును జూచి నన్ను నేను మరచుదానను"

"భార్యా ! స్వార్థాభిలాషియగు నీప్రపంచమున యీజీవనమునం దాశ లేనివాడనై నిన్నే ప్రేమించుచుంటిని."

"ప్రపంచమున నేమి? మన మిట కెందులకు వచ్చితిమి? ఇది యొక రహస్యము."

"ప్రపంచమన నొక అగాధసాగరము. మనము సాగరమున తరంగముల మగుదుము. చివరకు దానియందే గంతులు వైచుచు లీనమయ్యెదము."

"ప్రపంచ మొక రంగభూమి. మన మందరము నటులము. మన పాత్రనిర్వహణ మొనర్చిన పిదప యవనిక మరుగున కేగెదము"

యువకు డీభావముననో తన్మయుడై ఆకసమువంక జూచుచుండెను.

౪

మున్న వర్షములు గడచినవి. ఏదియో గోణుగు కొనుచు ప్రతిదినము పరివర్తన మగుచుండెను. నిత్య మొకటే దృశ్యము ఒకటే రాగము ఒకస్వరముచే వినుటవలన యామె హృదయ మొక తీరాయెను.

ఆ దినమున ఛాయ ఉదాసీనతతో కూర్చొని యుండెను. ఆమె తన రకరకముల పెంపుడుపక్షులకు బంధమోచన మొనరించుచుండెను.

ఆకసమున నెగురుచు ప్రకృతియొక్క చిరునగవుపై నాట్యము సేయుచు, స్వేచ్ఛాసంచార మొనర్చు పక్షులను పంజరములలో బంధించుటయొంతయు అన్యాయమని తలపోయుచుండెను. రెక్కల యసమర్థతచే శక్తిహీనమైన పక్షిగణము మెల్లగ వృక్ష కోటరములలో చేరి ఛాయ యొనర్చు కార్యమును తిలకించుచుండెను. ఇదియొక నూతన సమస్య.

యువకుడు కార్యసమాప్తి కాగానే యిల్లుచేరెను. ఇంటియందలి దృశ్యము గాంచి యాశ్చర్యము చెంది యాతడు మిక్కిలి ఆదరముతో

"ఛాయా! పంజరములందలి పక్షులేవి? నీ ముఖము కాంతిహీన మయినదే! కన్నులశ్రుపూరితములగుట కేమి కారణ" మని ప్రశ్నించెను.

ఛాయయొక్క నేత్రములు స్వేచ్ఛాదాహములో నిండియుండెను. ఆమె వ్యాకులస్వరమున "పరాధీనత పంజరమందు వ్యాకులపడుచుండెను. వర్షఋతువందలి యీ మేఘములు వాటి కేదియో సందేశ మిచ్చుచుండెను. ప్రేమబిందువులతో దాహము నివారించుకొనుటకు నేనే వాటిని వదలితిని"

"ఛాయా! ఇది యెట్టి నూతన మార్గము? నీభావములు కార్యములవలెనే పరివర్తన మందుట కేమి కారణము? నీ వొంటరిగా కూర్చొని యేడ్చుచుంటివేల?"

"ఏమియు లేదు. నూతన బాధ నొకదాని ననుభవించు చున్నదానను."

"ఎటువంటిది?"

"దానిని వ్యక్తపరుపజాలను"

"దానికి ఔషధము లేదా?"

ఛాయ మాటలాడక యుండెను. యువకుడు ఛాయపై యేకదీక్షతో దృష్టి ప్రసరింపజేసెను. నేత్రములు పరస్పరము తమ సాంకేతికభాషలో కొంత మాటాడినవి.

యువకునకు మాటాడు సాహసము లేకపోయెను. ఇదియొక విషమసమస్య.

రెండవదినమున ఆతడు వచ్చి చూచుసరికి ఛాయ లేకుండెను. హృదయ పటముపై యింద్ర ధనస్సువలె ఛాయ తన చిరునగవును విడచిపోయెను.

యువకుడు, ఛాయ యీజీవనమున సంతుష్టిజెంది యుండలేదని తలచెను.

ఆ శూన్యగృహమున అంధకారమందు నిరాశ తన నాట్యమును జూపుచుండెను.

యువకుడును గృహము వీడి మార్గహీనుడై తిరుగ నారంభించెను.

౫

మానసము విచారగ్రస్తమాయెను. హృదయమందెద్దియో వచింపరాని బాధయుండెను. ప్రపంచమందలి మనోహరత్వము నిన్నటిరేయికలవలె నష్టమాయెను. ఏఛాయయొక్క శ్రీగంటిప్రసారముచే తనకు ప్రపంచముతో సంబంధము కలిగియుండెనో ఆమెయే తన్ను విడనాడెను. ఆతనికి జీవితమున అన్యులెవరును లేరు. జీవనమందాతని కేనుమంతయు సుఖములేకుండెను. తాను మృతినొందుట కిచ్ఛయున్నను, ఎట్టి యీర్ష్యయులేక నిష్కళంకమగు మనోప్రధిమ గలవాడగుటచే వీలు కలుగకుండెను.

ఉబుసుపోకకై యాతడొక నాటకమును జూచుట కేగెను. ఆసమయమున, ఒకదినమున ఛాయ ప్రపంచమను రంగభూమియందు మన మందరమును నటుల

350

ముని నుడివినది జ్ఞప్తికివచ్చెను. అటులయిన కృత్రిమముగ నీనాటకమునందు అభినయ మేల చేయవలెను?

ఆపిల కొన్నిదినములైనపిదప ఒకానొక సుప్రసిద్ధ నాటకసమాజమం దాతనికి స్థానముదొరికెను. ఆతని రసపూర్ణ నేత్రములును, నల్లని కేశములును, పొడవగు హస్తములును, స్థూలముగాక తనుమాత్రముగ నున్న యాతని దేహమును నటునిగా నొనర్చెను.

అతడు తన సమాజమం దతికొలములో అభినయించుచుండెను. అతని యభినయము గాంచినపుడు జనులు చమకితులగుచుండిరి. వహ్వా!! వహ్వా!! యను ధ్వనులచే నాటకశాల మారుమ్రోగుచుండెను. దైనందినమాతనికి సమ్మానమెక్కువ కాజొచ్చెను. ఆదరమాతని సమ్ముఖమున హస్తము చిమిడియుండెను. కొలదిరోజులకే యాతడు నాటకమున ప్రధాన పాత్రధారిగా జొచ్చెను.

* * *

ఆర్యనాటకమండలి భారతీయుల ప్రాచీననాటకముల నభినయించుటలో ప్రసిద్ధికెక్కియుండెను. పండితులగువారలు ప్రత్యేకముగ నాటకమును జూచుటకై దూరమునుండి వ్యయప్రయాసలకోర్చి వచ్చుచుండిరి.

* * *

ఆదినమున "వసంతసేన" నాటక మాడబడునని ప్రకటింపబడెను. చారుదత్తుని పాత్రధారణ మీతనిదై యుండెను. నాటకశాల జనులచే క్రిక్కిరిసి యుండెను.

అతడు రంగపుమంచ మధిరోహించెను. సుప్రసిద్ధ నటుడగు కారణమున కరతాళధ్వనులు చెలరేగెను. ప్రేక్షకగణమునందలి ప్రథమశ్రేణిలో నొకతెను ఛాయ యనుభ్రమచే యాతడు ఆశ్చర్యముతో జూచెను. నేడాత డధికోత్సాహముతో పాత్రనిర్వహణ మొనర్పజొచ్చెను. జనులు ముగ్ధులయి చూడసాగిరి. వేలకొలది నేత్రము లొకపర్యాయ మాతనిపైబడుచుండెను.

ఛాయ తన నూతన పురుషునితో ప్రథమమున గూర్చుండియీయద్భుతదృశ్యమును తిలకించుచుండెను.

చారుదత్తుని కొరతవేయు దృశ్య మేతెంచెను. చారుదత్తుడు హంతకులమధ్య శూలముప్రక్క కేతెంచెను. హంతకుడు ప్రాచీనపద్ధతిననుసరించి వధ్యుని యపరాధ మేకరువుపెట్టసాగెను.

"ఈచారుదత్తుడు తన్నుమిక్కిలి ప్రేమించువసంతసేన యను వేశ్యను హత్యనొనర్చెను. న్యాయాలయ మందీతనికి మరణదండన విధింపబడెను. ఈనగర వాసులందరీ దండనవలన నీతిని నేర్చుకొనవలయును."

ప్రేక్షకగణమునకు ముందుకూర్చొనియున్న ఛాయ తనప్రియునితో "చూడుడు; ప్రపంచమున వేశ్యలు పురుషులను మోసగింతు రనునది సర్వమసత్యము. ప్రణయశాలినియగు వసంతసేన తాను ప్రేమించిన నిర్దయుడగు చారుదత్తునిచే వధింపబడెను. నిజముగా పురుషులే మిక్కిలి నిర్దయులు."

ఛాయకు వసంతసేనపై సానుభూతి యుండెను. ఆమె చారుదత్తుని కొరతపై నుండగ చూడగోరుచుండెను.

ఛాయనూతనప్రియునకు వేశ్యాసంసర్గమువలన నొకవిధమగు భయ ముత్పన్నమగుచుండెను. అతడా భీషణపరిణామముచే శంకితుడగుచుండెను.

ఛాయ:—వేశ్యలపై యీ చెడువాడుక లేదా?

అతడు:—మాటాడలేదు.

రంగభూమియందభినయమగుచుండెను. శకార పాత్రధారుడు వచ్చి చారుదత్తుని కొరతవేయుటకై తొందరపెట్టసాగెను. చారుదత్తుడు ఆధునిక పద్ధతిగా కల్పింపబడిన యురిత్రాడు మెడకుతగుల్చుకొన జూచుచుండెను. ఛాయ యీభీభత్సదృశ్యమును గాంచలేక తన కోమలత్వమును చూపుటకై, భయవిహ్వలయై ప్రియుని దరిజేరి హస్తమును స్పృశించియుండెను.

హంతకుడు చారుదత్తుని ఉరిత్రాడు తగుల్చుకొనుమని తొందరపెట్టుచుండెను.

చారుదత్తపాత్రధారి "సత్యము. వసంతసేన లేనిచో జీవించి చేయగలదేమియును [illegible] జీవచ్ఛవము

వలె బ్రతుటకన్న మరణమే మేలని వచించుచుండెను.

ఇంతలో వసంతసేన ఆతురతతో అటకు వచ్చెను. రెండవప్రక్కనుండి "చారుదత్తుని విడువుడు" "చారుదత్తుని విడువు"డని బిగ్గరగ నరచుచు శర్విలికుడు ప్రవేశించెను. ఇచ్చట చారుదత్తుని కొరతనుండి తప్పించుటకు శర్విలికుడు యత్నించుచుండెను. నాటకమున చేయవలసిన విధానమిదియే. కాని ఇది యేమి? చారుదత్తపాత్రధారి నిజముగా నారోహించిన బల్ల నావలికి పాదములతో తన్నెను. అతడు వ్రేలాడసాగెను.

కేకలధికమాయెను. నాటకసమాజాధ్యక్షుడు తత్తరపడజొచ్చెను. నాటకము విశృంఖలమాయెను.

అతడు వ్రేలాడుచుండుటచే తప్పించుటకెవ్వరికిని సాధ్యముగాకయుండెను. అంతయు నిశ్శేషమాయెను. నాటకసమాప్తి తలచబడెను. నాటకసమాజాధిపతి పైకివచ్చి దీనముగ నిట్లని పల్కెను.

"కాశీవాసుడగు కిశోరుడను సుప్రసిద్ధనటుడు తన జీవమును స్వయముగా నేటినాటకమున గోల్పోయెను. అతడు మాసమాజమునకు రత్నసముడు. ఈవిధ కీతపుచర్యవలన మేమందరము దుఃఖితుల మగుచున్నాము." భార్య కిశోరనామమును విని యులికిపడెను. పూర్వపు స్మృతులన్నియు నామె నొకపరి ముందునకు లాగెను. ఆమె నేత్రములనుండి కండ్రుబిందువులు రాలెను.

వికృతి

హరి రాధాకృష్ణమూర్తిగారు

కడు కఠినాత్ములం బడిన కాయము క్లేశము నోర్వజాలకే
బడలగ గన్నుదమ్ములను బర్వగ రక్తిమ క్రోధరోమముల్
దోడరినకంఠ మెంతయును లుబ్ధత దాల్పగ క్రేవలందునన్
బడి జనితాశ్రుబిందువులు వాగులుగా గెడపంగ నేటికో॥

నిరహంకారము నిస్పృహాత్వమును సుస్నేహంబు మీపట్ల నె
త్తరినైనన్ విడరానివే యయిన నేతత్కార్యదీక్షావిధిన్
మరువం బోలు; మనీషులెవ్వరును దుర్మార్గంబనన్ జెల్ల రో
తరుణీ, కార్యము తప్పివచ్చిన బ్రశస్తంబౌనె యీయశ్రువుల్॥

నీకును గ్రొత్త కాదు తరుణీ, యధికారమదాంధ నైజ మ
జ్ఞాతకల బెట్టుగాని కననౌనె త్వదీయదురంతచింత ని
ర్మోకమెడల్చి పాపక్రియ ముక్త పరార్థపు కమ్మ వెంటనే
చేకొనుమైంద్రభోగముల జెప్పగ నేమదిగల్గు నింతకున్॥

తెరలోనుండగ నోము పండునటె యుత్తేజంబునన్ నీవు స
త్వరమే తెంచి విరించికృత్యములకుం వ్యత్యాసముం గూర్పగా
నరుదెంచెన్ సమయంబు; భీతిమెయి నన్యాయంబుపాలైన వె
ప్పరునన్ నల్వుర నీకు చోటానగ దీపర్వంబు లోలేక్షణా॥